**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.20.12.2021.**

# విజయవాడ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2021ను ప్రారంభించిన పోలీస్ కమీషనర్.

**...శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు...**

విజయవాడ సిటీ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2021 వేడుకలలను ఉత్సాహవంతమైన, ఆహ్లాదకర వాతావరణంలో ది.20.12.2021వ తేదీన సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో కోవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు ముఖ్య అతిథిగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించారు.

ది.20.12.2021వ తేదీ నుండి ది.22.12.2021వ తేదీ వరకు (మూడు రోజుల పాటు) జరిగే పోలీస్ స్పోర్ట్స్&గేమ్స్ మీట్‌లో **(1)** క్రైమ్ అండ్ సి.ఎమ్.ఎస్ జోన్ **(2)** ఈస్ట్ జోన్, **(3)** ట్రాఫిక్ జోన్, **(4)** వెస్ట్ జోన్, **(5)** సి.ఏ.ఆర్, & సి.ఎస్.డబ్ల్యు జోన్ మరియు **(6)** సి.పి.ఒ. స్టాఫ్ పాల్గొనే ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, హ్యాండ్ బాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, లాంగ్ జంప్, హైజంప్, త్రిపుల్ జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావలిన్, హామర్ త్రో, రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 4×400 మీటర్స్, 4×100 రిలే, 1500 మీటర్స్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌లో పాల్గొనే పోలీస్ సిబ్బంది మరియు అధికారుల నుండి నగర పోలీస్ కమీషనర్ గారు ముందుగా గౌరవ వందనం స్వీకరించిన అనంతరం క్రీడల్లో పాల్గొనే అధికారులు మరియు సిబ్బంది ప్రతిజ్ఞ చేసి, శుభసూచికగా పావురాలు మరియు బెలూన్‌లను గాల్లోకి వదిలారు. అనంతరం ప్రారంభ చిహ్నం స్పోర్ట్స్ టార్చ్‌ను పోలీస్ కమీషనర్ గారు వెలిగించగా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు శ్రీ ఎస్.చంద్రమౌళి, (ఆర్.ఐ.హోంగార్డ్స్), శ్రీనివాస్ నాయక్, (ఏ.ఆర్. హెచ్.సి-433), సాంబశివరావు, (ఏ.ఆర్. హెచ్.సి-433)లు కాగడా చేతబూని పరుగు మొదలు పెట్టారు. అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరీ ప్రశాంతి గారు కార్యక్రమానికి సారధ్యం వహించి స్వాగతోపన్యాయం చేయగా ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ వి.హర్షవర్ధనరాజు, వెస్ట్ డి.సి.పి. శ్రీ కె.బాబురావు, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. శ్రీ ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి గారలు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి రెట్టింపు ఉత్సాహంతో ఈ క్రీడల్లో పాల్గొని ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతు.... ఈ క్రీడల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది, రిఫరీలు, కోచ్‌లకు అలాగే మీడియా మిత్రులకు అభినందనలు తెలియజేశారు. పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2021 ఈ రోజు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ముందుగా పోలీస్ సిబ్బంది నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ చాలా బాగా చేశారని, దీనికి సారధ్యం వహించిన ఏ.సి.పి. చెంచి రెడ్డి మరియు వారి టీమ్ సభ్యులను అభినందించారు. వారు గతంలో అనంతపురం పి.టి.సి. ప్రిన్సిపాల్‌గా పని చేసినట్లు కావున మార్చింగ్ మరియు మార్చ్ ఫాస్ట్ పై అనుభవం ఉన్నదని, ఈ సారి గేమ్స్‌కు సి.పి.ఒ. టీమ్ వారు మొదటి సారిగా పాల్గొన్నారు వారికి అభినందనలు తెలిపారు. చిన్నతనం నుండి వారికి ఆటలు అంటే ఇష్టమని వారు గేమ్స్ అన్ని రకాల ఆటలు ఆడతానని, క్రిడలలో జయాపజయాలు అనేవి సహజమని, ప్రతికూల పరిస్థితులతో ముడిపడి ఉన్నాయని, కాని క్రీడా స్ఫూర్తితో మనం చివరివరకు పోరాడాలన్నారు. విజయం పొందితే అణుకువతో వ్యవహరించడం, అపజయం పొందితే కుంగిపోకుండా మంచిగా స్వీకరించాలన్నారు. ఆరోగ్యవంతమైన పోటీతత్వంతో, సోదర భావంతో వ్యవహరించి సహృద్భావ వాతావరణంలో ఉత్సాహంగా ఈ క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న పని వత్తిడిలో, శాంతి భద్రతలకు సంబంధించి నిర్విరామ బందోబస్తు విధుల కారణంగా, పోలీసు విధి నిర్వహణ అనేది నిత్యం అనేక వత్తిడులు, ఇబ్బందుల మధ్య విశ్రాంతి లేకుండా ఉంటుందని, ఈ క్రమంలో వత్తిడిలను అధిమించేందుకు, ఆరోగ్యం, సంతోషం, ఉత్సాహం మరియు ఆహ్లాదకరంగా గడిపేందుకు క్రీడలు చాలా దోహదం చేస్తాయని, శరీరం ఆరోగ్యంగా ఉంటేనే మనస్సు ఆరోగ్యంగా ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా విజయవాడ పోలీసులకు ఈ క్రీడలు ఒక ఆటవిడుపుగా ఉండాలని ఆకాంక్షించారు. యూనిట్ స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి ఆపై జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపిక చేయడంతో పాటుగా వారికి శిక్షణ ఇవ్వడం జరుతుందని అన్నారు. అనంతరం 100 మీటర్ల పురుషులు మరియు మహిళల పరుగు, వాలీ బాల్ పోటీలను పోలీస్ కమీషనర్ గారు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరీ ప్రశాంతి గారు, ఈస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ వి.హర్షవర్ధనరాజు, వెస్ట్ డి.సి.పి. శ్రీ కె.బాబురావు, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. శ్రీ ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి గార్లు, నగరంలో విధులు నిర్వహిస్తున్న ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--